# అన్నదాన కార్యక్రమం...




**ప్రజా ప్రతినిధి రేణిగుంట మండలం...తిరుపతి జిల్లా రేణిగుంట పట్టణం** రైల్వే స్టేషన్ వద్దగల రేణిగుంట రైల్వే స్టేషన్ సిద్ధి వినాయక టాక్సీ డ్రైవర్స్ మరియు ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా టాక్సీ డ్రైవర్స్ మరియు ఓనర్స్ యూనియన్ సభ్యులు స్వామివారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి ప్రసాదాలు ప్రయాణికులకు, యాత్రికులకు పంచిపెట్టారు . స్వామివారి పూజా కార్యక్రమంలో రైల్వే ఐపీఎఫ్ ఎం. సందీప్ కుమార్ పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా టాక్సీ డ్రైవర్స్ మరియు ఓనర్స్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా వైకుంఠ ఏకాదశి నాడు సుమారు 1500 మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం కూడా వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని మధ్యాహ్నం 1500 మందికి అన్నదాన వితరణ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం యూనియన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తా మని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్.జి. ప్రకాష్, యూనియన్ ప్రెసిడెంట్ ఎం.షంషీర్, ఎస్. మొహమ్మద్, పార్థసారథి, విలియమ్స్, నంద మూరి రాజా, రవి, చెన్నై, బాబులు, ప్రదీప్, మస్తాన్, నజీర్, వై. నాగరాజు, పాల్గొన్నారు.

# అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు.....

### -రవాణా శాఖ అధికారి మురళీమోహన్.....



**మనప్రజాప్రతినిధి//తిరుపతి జిల్లా,**ప్రైవేట్ బస్సుల తనిఖీలు-అధిక చార్జీ వసూలు చేసే బస్సులపై చట్టపరమైన చర్యలు: జిల్లా రవాణా శాఖ అధికారి మురళీమోహన్తిరుపతి, జిల్లా సంక్రాంతి పండుగకు స్వస్థలాలకు వచ్చే ప్రయాణికుల నుంచి అధిక చార్జీ వసూలు చేసినా, ప్రయాణ సమయంలో ప్రయాణికులకు అసౌకర్యం కలిగించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ హెచ్చరించారు. వాహనాలకు సరి అయిన రికార్డులు లేకపోయినా నిబంధనలకు విరుద్ధంగా బస్సులు తిరుగుతున్నా జప్తు చేస్తామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తిరుపతి జిల్లాలోని ఐదు కార్యాలయ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలతో ఈ తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ తనిఖీలు 10 రోజులు పాటు కొనసాగుతాయని తెలియజేశారు. వాణిజ్య పరమైన వస్తువులని బస్సులలో తరలించకూడదని ప్రాణుకుల్ని సురక్షితంగా గమ్యాలకి చేర్చాలని తెలియజేశారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ క్యారేజ్ బస్సుల డ్రైవర్లు మద్యం సేవించి వాహనాల్ని నడపరాదని , తనిఖీలలో పట్టుబడిన ఎడల తీవ్రమైన చర్యలు తీసుకొని న్యాయస్థానంలో ప్రాసిక్యూషన్ చేయడం జరుగుతుందని తెలియజేశారు.

# విద్యార్థులను చితకబాదిన ఫిజికల్ డైరెక్టర్ పై చర్యలు తీసుకోవాలని బీజేవైఎం డిమాండ్





**మన ప్రజా ప్రతినిధి కొండపాక** మండల పరిధిలోని దుద్దెడలో గల తెలంగాణ వెల్ఫేర్ స్కూల్లో రెండు రోజుల క్రింద విద్యార్థులను విచక్షణారహితంగా చితకబాదిన విషయం తెలుసుకున్న బీజేవైఎం నాయకులు శుక్రవారం స్కూలుకు వెళ్లి విద్యార్థులను పరిశీలించారు. స్కూల్లో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ హావర్స్ నిర్వహిస్తున్నందున 30 మంది విద్యార్థులు ఆలస్యంగా వచ్చారని, ఆలస్యానికి కనీసం కారణం కూడా తెలుసుకోకుండా విద్యార్థులకు ఒళ్లంతా వాతలు వచ్చేలా కొట్టాడని, ఇలా కొట్టడం చాలా దారుణం అన్నారు. సహనంగా ఉంటూ విద్యార్థులకు సరైన మార్గ నిర్దేశం చేయాల్సిన గురువులే ఇలా సహనం కోల్పోయి ప్రవర్తించడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకూడదు అంటే విద్యార్థులను కొట్టిన పిడిని వెంటనే సస్పెండ్ చేస్తూ కేసు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి విజయకుమార్, బీజేవైఎం మండల అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రవీణ్ గౌడ్, జిల్లా నాయకులు తాడేపు శ్రీను, మండల ఉపాధ్యక్షుడు గుడిగుడ్ల రాజు, సోషల్ మీడియా కన్వీనర్ సందీప్, నితిన్ పాల్గొన్నారు .

# శ్రీకాళహస్తి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### ఎమ్మెల్యేబొజ్జల సుధీర్ రెడ్డి



**మనప్రజాప్రతినిధిలిలిశ్రీకాళహస్తి మండలం,బొజ్జల సుధీర్** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి. కాళహస్తి నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సంక్రాంతి పండుగను ఆనందోత్సవాల మధ్యలో జరుపుకోవాలని భోగి మంటలు వేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ప్రతి ఒక్కరు కూడా ఈ పండుగను ఆనందంగా జరుపుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే వెంకట సుధీర్ రెడ్డి. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామి వారి మహోత్సవం




**మనప్రజాప్రతినిధి//శ్రీ కాళహస్తి మండలం,** కోలాహలంగా ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామి వేడుకలుభారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్ నేతృత్వంలో తన స్వంత గ్రామైన కాట్రపల్లి నందు వైకుంఠ ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయపూర్వమే స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, విశేష పూజలు నిర్వహించిన అనంతరం నూతనోత్తేజంగా పుష్పాలంకరణతో స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాన్ని భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠనాథ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదుపరి పురవీధుల్లో కోలాహలంగా కోలాటాలు, నృత్యాలు నడుమ ఉత్సవమూర్తుల ను ఊరేగింపుగా ప్రజలకు దర్శన ఏర్పాట్లు చేయడమైనది. వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలుతో పాటు అన్నదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి అసెంబ్లీ పార్టీ కన్వీనర్ శ్రీ కోలా ఆనంద్, "తేజోభారత్ వ్యవస్థాపకరాలు శ్రీమతి కోలా విశాలాక్షీ", గ్రామపెద్దలు కోలా గోవర్ధన్, రాయదుర్గం నంద కుమార్, గవర్ల కృష్ణయ్య, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, కుప్ప ప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేడం కృష్ణయ్య, సజ్జా హరీష్, కోనేటి అయ్యప్ప, కటికం చెందు, కనపర్తి రవి తేజ, శ్రీధర్, వి. ఈశ్వరయ్య, గిరిధర్ సాయి, సూర బిందు కుమార్, సింగమాల కుమార్, కోలా హితేజ్, పేట సుబ్రమణ్యం, గాలి రమేష్ నాయుడు, నాని, రాయదుర్గం చిరంజీవి, కోలా మురళీ, డి. మురళీ, వెంకటగిరి హరి, సిద్ధా శ్రీనివాస్, కిషోర్ రెడ్డి, కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మణిస్తుంది నైపుణ్యముగల డ్రైవర్లను నియమించండి

### సత్తుపల్లి ఎం వి ఐ జే ఎన్ శ్రీనివాసరావుజ




**సత్తుపల్లి మనప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 11.** అమ్మ జన్మనిస్తే... హెల్మెట్ పునర్జన్మనిస్తుంది కనుక ద్విచక్ర వాహనదారులంతా హెల్మెట్ ధరించాలని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని స్థానిక త్రివేణి పాఠశాలలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ... వృత్తి నైపుణ్యము గల వారిని మాత్రమే బస్సు డ్రైవర్లుగా నియమించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే తగిన లైసెన్స్ పొందిన తర్వాత వాహనాలు నడపాలని విద్యార్థులకు సూచించారు.ప్రతి విద్యార్థి రోడ్డు భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. సిగ్నల్ లైట్లు ,హెల్మెట్, సీట్ బెల్ట్ ప్రయోజనాలు గురించి విద్యార్థులకు వివరించారు. అతివేగం అనర్థానికి దారితీస్తుంది అన్నారు. రహదారి భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని ఉన్నారు.ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పడతాయని సూచించారు .ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , త్రివేణి పాఠశాల నిర్వాహకులు వంశీ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆ పాఠశాలలో నిర్వహించిన సెమీ సంక్రాంతి వేడుకలలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ కార్మికుల సమస్యల పరిష్కారానికై సమావేశం దుద్దెడలో



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్...** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కార్మికుల పలు సమస్యల పరిష్కారానికై సమాలోచనలు జరపడానికి గాను కార్మిక సంఘం కమిటీ బుచ్చిరెడ్డి అధ్యక్షతన కొండపాక సబ్ స్టేషన్ లో సమావేశం నిర్వహించుకున్నారు.ఈ సమావేశానికి యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్,సిఐటియు గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సిరినేని భూపతి రాజు హాజరై మాట్లాడుతు సెక్షన్ లో కార్మికుల సమస్యలపై చర్చించి వాటి పరిష్కారానికి ఎలా ముందుకెళ్లాలి అనేది దిశా నిర్దేశం చేశారు. దీనిలో భాగంగా టీవిఏ జెఎసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఈనెల 20 తారీకు నుండి 24 తారీకు వరకు సిద్దిపేట సర్కిల్ ఆఫీస్ ముందు రిలే నిరాహార దీక్షలకు కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి రాజు, డివిజన్ జాయింట్ సెక్రెటరీ,రమేష్ సెక్షన్ కోశాధికారి పర్శరాములు, కార్యదర్శి జక్కుల మల్లేశం, ట్రాన్స్కో ఆర్గనైజింగ్ సెక్రటరీ భాను, కిష్టయ్య, బాలరాజు, మల్లేశం, ప్రేమ్ చందు, నయీమ్ పాష ,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ వారి ఆంక్షలు తగదు

### ఎక్సైజ్ శాఖ నిర్వాకం పట్ల స్థానిక మంత్రి మౌనం విడాలి సిపిఐ ధనుంజయ నాయుడు వ్యాఖ్య



**నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక )**బెల్లం విక్రయాలపై ఎక్సైజ్ శాఖ వారు పెట్టిన ఆంక్షలు తప్పు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు

శుక్రవారం నాడు ఆయన నేరేడుచర్లలో సిపిఐ శ్రేణులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ

మరో వారం రోజుల్లో హిందువుల కు అత్యంత ప్రీతిపాత్రమైన సంక్రాంతి పండుగ వస్తున్నందున అందుకు సంబంధించిన పిండివంటల్లో బెల్లం ప్రాముఖ్యత ఎంతో ఉంటుంది కాబట్టి తక్షణమే బెల్లం విక్రయాలపై పెట్టిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రతి హిందువుల పండుగ కు అధికారులు ఈ విధంగానే ప్రవర్తిస్తున్నారని, ఇతర మతస్తుల పండుగలకు తోఫాలు, కొత్తబట్టలు అందిస్తూ వస్తున్న పాలకులు ఎందుకు హిందువుల పండుగ పట్ల ఎంత వివక్షత చూపుతున్నారో ప్రజలకు తెలియ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

లౌకిక దేశముగా చెప్పుకుంటున్న మన దేశంలోనూ అలాగే మన రాష్ట్రంలోనూ సర్వ మతాలకు సంబంధించిన సాంప్రదాయ పండుగలు సమాజంలో సమదృష్టితో చూడాలి తప్ప ప్రత్యేకించి హిందువుల పట్ల ఇంత కక్ష సాధింపు ధోరణి పనికి రాదని ఆయన హితవు పలికారు.

పాలకులు ఇలాంటి అసంబద్ధమైన, నిర్ణయాల వల్లే ప్రజల మధ్య మతాల చిచ్చు వచ్చి, ఒక మతం పై మరో మతం వారు దాడులు చేసుకునే స్థితికి చేరుకున్నాయని అందుకు పాలకులు మరియు అధికారులు మాత్రమే బాధ్యత వహించాలనిఇప్పటికైనా జరిగిన తప్పును సరిదిద్దుకొని ఈ వారం రోజులపాటు బెల్లం విక్రయాలపై ఉన్న ఆంక్షలు తొలగించి కిరాణా షాపులపై ఎక్సైజ్ దాడులు నిలిపివేసి బుద్ధిగా మసలు కోవాలని ఆయన కోరారు

ఆయన వెంట మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్, ఇన్సాఫ్ నాయకుడు ఎస్కే జానీ ఉన్నారు

# సత్తుపల్లి మండలం లో పలువురు జూదగాళ్ళను అదుపులోకి తీసుకున్న పోలుసులు

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ జనవరి 11.**ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం లో శుక్రవారం రోజు సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గత మూడు సంవత్సరాల నుండి పేకాట మరియు కోడిపందాల కేసులలో ఉన్న నిందితులను ,కోడి కత్తులు తయారు చేయు మరియు కోడికత్తులు కట్టేవారిని అలాగే పేకాట రాయుళ్లను మొత్తం 25 మందిని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో రాబోయే



సంక్రాంతి పండుగను ఉద్దేశించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించడమైనది. మరియు వారు మళ్లీ భవిష్యత్తులో పాల్గొనకుండా వారిని సత్తుపల్లి ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి ఒక లక్ష రూపాయలకు బైండోవర్ చేయనైనది. కోడి పందాలు మరియు పేకాట నివారణ కొరకు కోడి పందెములు మరియు పేకాటలో పాత నేరస్తులను ఈరోజు వరకు 157 మందిని బైండ్ ఓవర్ చేయడం జరిగింది. ఇకపై మిగిలిన ఇంకెవరైనా కోడిపందాలు గానీ పేకాటలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడును.మండల పరిధిలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఎటువంటి ఆర్గనైజ్డ్ గా కోడిపందాలు కానీ మరియు పేకాటకాని నిర్వహించకూడదని ఒకవేళ నిర్వహించినచో వారిపై చట్టపరంగా తగు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట మరియు కోడిపందాల గురించి సమాచారాన్ని వెంటనే పోలీసులకు డయల్ 100 ద్వారా కానీ, లేదా సత్తుపల్లి ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 87126 59167 కి గాని కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పినారు.

# వరంగల్‌లో జర్నలిస్టు అరెస్టు

**వరంగల్, జనవరి 10 :** తెలంగాణలో కేసుల పరంపర కూడా కొనసాగుతూనే ఉంది. తాజాగా ఓ జర్నలిస్టును పోలీసులు అరెస్టు చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని జర్నలిస్టును అక్రమంగా అరెస్టు చేశారు. ఈ ఘటన వరంగల్ జిల్లాలో వెలుగు చూసింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వీడియోలు చేస్తున్నారని సోషల్ మీడియాలో పోస్ట్ పెడుతున్నారని గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ రాజ్ కుమార్‌ని వర్ధన్నపేట ఏఎస్ఐ రాజు పోలీస్ స్టేషన్‌కి పిలిపించారు. రాత్రి 11:30 గంటల సమయంలో రాజకుమార్‌ని కస్టడీలోకి తీసుకుంటున్నామని, వీడియోలు తీయనియకుండా, మాట్లాడినీయకుండా కారులో ఎక్కించుకొని వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నుండి జాఫర్ గాడ్ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అక్కడి నుండి పాలకుర్తికి తీసుకెళ్తామని చెప్పిన పోలీసులు.. ఇప్పటివరకు ఏ పోలీస్ స్టేషన్లో కూడా రాజకుమార్ ఆచూకీ లేని పరిస్థితి ఉందని ఆర్జీటీవీ సిబ్బంది పేర్కొన్నారు.

# గుండెపోటుతో గని కార్మికుడి మృతి

పెద్దపల్లి, జనవరి 10 సింగరేణి సంస్థ జీడికే- 2 గనిలో గుండెపోటుతో ఓ కార్మికుడు మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నరేష్ కోల్ కట్టర్ కార్మికుడు మొదటి షిఫ్ట్ డ్యూటీకి వెళ్లాడు. ఆయనకు మాస్టర్ పడే సమయంలో గుండెపోటు రావడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. సకాలంలో అంబులెన్స్ రాకపోవడం వల్లనే కార్మికుడు మృతి చెందాడని కార్మికులు ఆరోపిస్తున్నారు. నరేష్ మృతిని ప్రమాద సంఘటనగా గుర్తించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నరేష్ మృతితో బంధువుల రోదనలు మిన్నంటాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రిసీ గ్రేట్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**మనప్రజాప్రతినిధి// అడవిదేవులపల్లి,** రిసీ గ్రేట్ స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు మండల కేంద్రంలోని రిషి గ్రేట్ స్కూల్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో మండల విద్యాధికారి వరలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పండగల యొక్క మరియు సంక్రాంతి యొక్క ఆవశ్యకత గురించి, తెలియజేశారు .పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్. శ్రీనివాస చారి మాట్లాడుతూ పండగలు పిల్లలకు ఆనందాన్ని కలిగించటమే కాకుండా ముందస్తు తరాలకు పండగల యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంక్రాంతి సంబంధించిన వేషధారణలు వేసి అందర్నీ మెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు శంకర్, అన్వర్, వెంకన్న, శివ మరియు, వీణ, కళ్యాణి, శ్రావణి, కోటేశ్వరి, రమణ, సునీత తదితరులు పాల్గొన్నారు.



